RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి64 పేజీలు 04 సోమవారం18 ఆగస్ట్ 2025




## రాహుల్‌గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ "ఓటర్ అధికార్ యాత్ర" ను ఆగస్టు 18 నుంచి ప్రారంభించబోతున్నారు. ఆదివారం సాసారాం నగరం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర 16 రోజుల పాటు, 1,300 కి.మీ. దూరం, 20 జిల్లాల మీదుగా కొనసాగతుంది. ప్రజాస్వామ్య హక్కు అయిన "ఒక వ్యక్తి – ఒక ఓటు"ను రక్షించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ ప్రకటించింది.



## స్థానిక ఎన్నికలపై ఆగస్టు23ననిర్ణయం

మన సాక్షి గొంతుక డెస్క్ చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశాన్ని నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు.

# లైసెన్స్ సర్వేయర్లకు రెండవ విడత శిక్షణ

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో లైసెన్స్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని, రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. లైసెన్స్ సర్వేయర్ల నియామకంపై ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు



# మళ్లీ రిపీట్ అయితే చర్యలు తప్పవు

మన సాక్షి గొంతుక డెస్క్ రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని చెప్పారు. చాలా సేపు చర్చించినట్లు తెలిపారు. సమస్య రిపీట్ కాకుండా ఒకసారి చెప్పి చూస్తాం..మళ్లీ రిపీట్ అయితే తప్పకుండా రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకుంటామని మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. అనంతరం వరంగల్ పంచాయితీపై మల్లు రవి వివరణ ఇచ్చారు. వరంగల్‌కు నలుగురిని పంపించబోతున్నట్లు తెలిపారు. ఎవరెవరు వెళ్లాలి అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అన్నారు.



# దేశానికి క్షమాపణ చెప్పాలి

## రాహుల్ 'ఓట్ చోరీ' కామెంట్స్‌పై ఈసీ ఆగ్రహం



మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల సంఘానికి అన్ని పార్టీలు సమానమేనని తెలిపారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా ఎన్నికల సంఘం తన రాజ్యాంగ విధులను నిర్వర్తించడం నుంచి వెనక్కి తగ్గదని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ఓట్ చోరీ ఆరోపణలపై స్పందించిన సీఈసీ జ్ఞానేష్ కుమార్... రాహుల్ గాంధీ ఆరోపణలకు 7 రోజుల్లో ఆధారాలతో కూడిన అఫిడవిట్ సమర్పించాలని, లేకపోతే దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "అఫిడవిట్ ఇవ్వాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి. మూడో ఆప్షన్ లేదు. ఏడు రోజుల్లోపు అఫిడవిట్ అందించకపోతే...ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అర్థం" అని సీఈసీ జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు.

# ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు





# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగి సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్.. స్వస్థలం తమిళనాడుసీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేస్తూ బీజేపీ పార్లమెంటరీ బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు మీటింగ్ అనంతరం సీపీ రాధాకృష్ణన్ ఎంపికపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాకు స్పష్టం చేశారు.ఎన్డీఏ పక్షాలు ఉపరాష్ట్రపతి అభ్యర్థి బాధ్యతలను ప్రధాని నరేంద్ర మోదీ, జేపీ నడ్డాలకు అప్పగించారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ సభ్యులు భారత ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# కాంగ్రెస్ కు ఆనాడే చెప్పాము..

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని అందువల్ల కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త పడాలని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కు చెప్పామని టీజేఎస్ చైర్మన్ కోదండరాం హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు వాళ్ల పార్టీలో అంతర్గత చర్చ



ఉంటుందని దాని ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటారన్నారు. అధికారంలోకి వచ్చే ముందే అప్పులు ఉన్నాయని తెలుసని ప్రకటనలు చేసే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికలకు ముందు చెప్పామని ఇప్పుడు కూడా చెబుతున్నామన్నారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం18
ఆగస్ట్ 2025



# బీజేపీ పార్టీలో చేరికలు

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా, వేమనపల్లి  మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో నీల్వాయి మాజీ వార్డు సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గురుండ్ల వసంత్  బీజేపీ పార్టీలో చేరారు  వీరికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు నీల్వాయి మాజీ వార్డు సభ్యులు కొప్పుల మధునయ్య,మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూలు జిల్లా బీజేపీ నాయకులకు ఘన సన్మానం

## ఆమనగల్‌లో కొత్త బాధ్యతల స్వీకరణ సందర్భంగా కార్యక్రమం





మన సాక్షి గొంతుక :నాగర్‌కర్నూలు జిల్లా, ఆమనగల్: నాగర్‌కర్నూలు జిల్లా బీజేపీ కొత్త బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఆమనగల్ మున్సిపాలిటీలోని ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. బీజేపీ ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులుగా దండు శ్రీనివాస్, బోడ నరసింహ, జిల్లా కార్యదర్శిగా రాంభూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా చెక్కల లక్ష్మణ్‌లను శాలువాలు కప్పి, పుష్పగుండ్లతో సత్కరించారు.  గోరటి నరసింహ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర స్థాయిలో బీజేపీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దండు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామని, యువత, రైతులు, మహిళల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. బోడ నరసింహ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఒక్కతాటిపై నడవాలని, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రజాకర్షక విధానాలను ప్రతి గడపకూ తీసుకెళ్లే బాధ్యతను నిర్వహిస్తామని, కార్యకర్తల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. చెక్కల లక్ష్మణ్ మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను గౌరవిస్తూ, జిల్లాలో బీజేపీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తామని అన్నారు.  దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సూర్య కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ జాతీయవాద సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచాలని పేర్కొన్నారు. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, యువతను పార్టీలో చేర్చుకోవాలని అన్నారు. దుడ్డు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, యువత సహకారంతో బీజేపీని బలోపేతం చేయడానికి కొత్త కార్యక్రమాలు చేపడతామని, స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. బైకని శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయాలని, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు.  జంతుక జనయ్య మాట్లాడుతూ, స్థానిక సమస్యల పరిష్కారంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. నరేష్ చారి మాట్లాడుతూ, యువతను ఆకర్షించే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. తోట మల్లేశ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతానికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ, మహిళలు, యువత సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం సంబంధాలు నిర్వహించాలని అన్నారు. రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి, బైకని అశోక్, నరేందర్ రాథోడ్, సందీప్, బాలు, కృష్ణ, భారత్ గౌడ్, దేరంగుల రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, ఆర్ఎం నర్సింహ, లండం మల్లేశ్, ఎఆర్ భారత్, గణేష్, బాలు నాయక్, లాలు నాయక్‌లు తమ ప్రసంగాల్లో బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.  ఈ కార్యక్రమంలో జంతుక జనయ్య, నరేష్ చారి, తోట మల్లేశ్, పద్మ అనిల్ ముదిరాజ్, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి, బైకని అశోక్, నరేందర్ రాథోడ్, సందీప్, బాలు, కృష్ణ, భారత్ గౌడ్, దేరంగుల రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, ఆర్ఎం నర్సింహ, లండం మల్లేశ్, ఎఆర్ భారత్, గణేష్, బాలు నాయక్, లాలు నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బోనమెత్తిన మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం రావినూతల గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు వారి సతీమణి మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ గ్రామ పెద్దలు ప్రజలందరితో కలిసి బోనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చేబ్రోలు రమ కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు ఎత్తుకుని డప్పు వాయిద్యాలతో,నృత్యాలుతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడి,పంటలతో, ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చేబ్రోలు బాబురావు,ప్రజలు, మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రజానీకం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ మూసివేత నిర్ణయాన్ని రైల్వే శాఖ వెనకకు తీసుకుని ఆదివారం నాడు నూతనంగా రైల్వే టికెట్ కౌంటరును ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలైన పాతర్లపాడు నాగులవంచ రైల్వే కాలనీ రామాపురం తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు రైతులు కూలీలు విద్యార్థులు ఉద్యోగులు ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని టిక్కెట్లు తీసుకోవడం జరిగింది నాగులవంచ స్టేషన్ రద్దును ఉపసంహరించుకొని యధావిధిగా స్టేషన్ కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చిన చీఫ్ కమర్షియల్ మేనేజర్ గారికి రైల్వే అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.అలాగే ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వెళ్లేటువంటి ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని వెళ్లవలసిందిగా అభ్యర్థించినారు.విజయవాడ ఎర్రుపాలెం,మధిర బోనకల్,చింతకాని,ఖమ్మం డోర్నకల్,కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్ళేటటువంటి వారు తప్పనిసరిగా టికెట్లు తీసుకొని రైల్వేకి ఆదాయాన్ని పెంచి మన స్టేషన్ను మనందరం కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది.ఈ స్టేషన్ యధావిధిగా కొనసాగించుటకు వివిధ రూపాలుగా నిరసనలు చేసి రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దీనిని పునఃప్రారంభించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు అలాగే ఈ స్టేషన్ యొక్క ఆవశ్యకతను పత్రికల ద్వారా అధికారులకు తెలియజేసిన మండల పత్రిక విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.అలాగే నాగులవంచ రైల్వేస్టేషన్లో రాత్రి కరెంటు సౌకర్యం కల్పించాలని రాత్రి ప్యాసింజర్ మరియు ఉదయం 6:30 గంటలకు వచ్చే ప్యాసింజర్ని కూడా పునరుద్ధరించాలని స్టేషన్కు బుకింగ్ క్లర్క్ ని నియమించాలని కోరుతూ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఖమ్మం వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్రావు,మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి బసవయ్య టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ రామాపురం సర్పంచ్ తొండపు వేణు అలాగే నాగులవంచ పెద్దలు రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్ అంబటి శాంతయ్య,వెచ్చ మంగపతిరావు,రైల్వే కాలనీ మాజీ సర్పంచి పరిటాల ఎలమంద నాగులవంచ పాతర్లపాడు గ్రామస్తులు పెద్దలు బొర్రా శేషగిరిరావు,మద్దినేని నాగేశ్వరరావు,తాళ్లూరు రాము,కరణం తిరుమలరావు,గుత్తా రామారావు,కంచుమర్తి గోవర్ధన్ నాగులవంచ కాలనీ గ్రామస్తులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగుల్ మీరా,పాతర్లపాడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపెల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 17 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరానంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈ కార్యక్రమంలో ఒగ్గడోలు కళాకారుల విన్యాసాలతో డీజే చప్పులతో చిన్నపిల్లల నృత్యాలతో ఇంటింటికి మహిళా మణులు మంగళ హారతులతో యాదవ సంఘం భవనం నుండి శ్రీకృష్ణుని ఊరోగింపుతో యాదవ కుల బాంధవులు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరూ కలిసి స్థానిక బస్టాండ్ కూడలి వద్దకు వచ్చి ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,యాదవ్ సంఘం అధ్యక్షులు సందవేని గంగయ్య,ఉపాధ్యక్షులు సందవేని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, క్యాషియర్ కాల్వ కొమురయ్య,తాజా మాజీ.ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,సంఘం సభ్యులు.యాదవ యూత్ సభ్యులు కుల బాంధవులు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనరు.

# తండాలో సీసీ రోడ్లు ఆగిపోయాయ్.. గ్రామస్తుల ఆగ్రహం

రాజేంద్రనగర్, ఆగస్టు 17(మన సాక్షి గొంతుక )శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో








మంజూరైన రూ.25 లక్షల నిధులు వృథా కాకుండా వెంటనే పనులు ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు ఒక్క రోడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, దోమల విజృంభణతో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు ఆందోళనలో ఉన్నారు.మంజూరైన నిధుల వివరాలుగత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెద్ద షాపూర్ తాండాలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కింది విధంగా నిధులు మంజూరు చేయబడ్డాయి:ఇందిరమ్మ కాలనీ: సభవాట్ నర్సింగ్ ఇంటి నుంచి ఎల్లని నర్సింహా గౌడ్ ఇంటి వరకు రూ.15 లక్షలు.గ్రామ కేంద్రం: జి.పి. బిల్డింగ్ నుంచి జే.చందు ఇంటి వరకు రూ.5 లక్షలు.బుర్జుగడ్డ తాండా: విష్లావత్ మంగ్య ఇంటి నుంచి మూడవత్ కృష్ణ ఇంటి వరకు రూ.5 లక్షలు.మొత్తం రూ.30లక్షల నిధులు మంజూరైనప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. దీంతో నిధులు రద్దయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “మూడేళ్లుగా రోడ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నాం. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో అభివృద్ధి ఆగిపోయింది,” అని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షంతో రోడ్లపై నీళ్లు.. దోమల విజృంభణవర్షాకాలంలో గ్రామంలోని రోడ్లు కుంటుపడిన రోడ్లుగా మారి, నీరు నిలిచిపోతోంది. ఈ నీటిలో దోమలు విజృంభిస్తుండటంతో జ్వరాలు, వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. “పిల్లలు, వృద్ధులు ఈ రోడ్లపై నడవడం కష్టంగా మారింది. దోమల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. వెంటనే సీసీ రోడ్లు నిర్మించాలి,” అని స్థానిక మహిళలు వాపోయారు.“మా గ్రామంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయి. సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి, మా సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కోరుతున్నాం,” అని తండావాసులు విజ్ఞప్తి చేశారు. “వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి, దోమలు పెరిగి పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి,” అని గ్రామస్తులు గళమెత్తారు.

# శబరిమలలో పాదయాత్ర కరపత్రం సమర్పణ



మన సాక్షి గొంతుక న్యూస్// శంషాబాద్శబరిమల, ఆగస్టు 17:స్వామి శరణం! స్వామియే శరణమయ్యప్ప!వచ్చే మాల దీక్షను పురస్కరించుకుని పరశు రామ క్షేత్రం నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర కరపత్రాన్ని ఆదివారం ఉదయం శబరిమల అయ్యప్ప సన్నిధిలో భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో వీరేందర్ రెడ్డి, మహేందర్ శివకుమార్ అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని దివ్య ఆశీర్వాదం పొందారు.వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాల దీక్షలో భాగంగా శబరిమలలో కరపత్రం సమర్పించడం పుణ్యకార్యం. అయ్యప్ప స్వామి దర్శనంతో మా హృదయం ఆనందంతో నిండింది. స్వామి శరణం!” అని భక్తి పారవశ్యంతో తెలిపారు.మహేందర్ శివకుమార్ వ్యాఖ్యానిస్తూ”పరశురామ క్షేత్రం నుండి శబరిమల వరకు పాదయాత్ర దివ్యానుభవం. స్వామి సన్నిధిలో దర్శనం పొందడం జీవితంలో మరపురాని క్షణం. స్వామియే శరణం అయ్యప్ప!” అని ఆత్మీయంగా అన్నారు.



# వంద రోజుల కార్యక్రమం విజయవంతం

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి లోని పదకొండవ డివిజన్, నలభై ఒక్కటోవా డివిజన్ ఏరియా లలో అదనపు కలెక్టర్ ఇంచార్జి కమిషన్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో డ్రై డే ఫ్రైడే తో పాటు గా కమ్యూనిటీ టాయిలెట్స్ లను డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి పరిశీలించి వంద రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా పలు డివిజన్ లలో ఉన్న ప్రజలకు నీటి నిలువ వల్ల దోమల వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలు పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని వారు కోరారు. నీటి నిలువల వల్ల మురికి కాలువలు తయారు అయి దోమలకు ఆవాసం ఏర్పాటు చేసినవారము అవుతామని తద్వారా చికెన్ గున్యా, డెంగు మలేరియా, టైపాయిడ్ మొదలైన ప్రాణంతకమైన వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ అధికారి వెంకటస్వామి, మహేందర్, డివిజన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్, మొహ్మద్ యూసుఫ్, అర్పిలు స్వర్ణలత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ ఉద్యోగి గా అవార్డు అందుకున్న రిజ్వాన్ కి సన్మానం చేసిన విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ జిల్లామంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్పెషల్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రిజ్వాన్ కి 15 ఆగస్ట్ రోజున సీపీ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదగా బెస్ట్ ఉద్యోగి గా అవార్డు అందుకున్న సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువా తో ఘనంగా సన్మానం చేసారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిజ్వాన్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు,రివార్డులు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెంకన్న ఎస్సై,హెడ్ కానిస్టేబుల్, తిరుపతి,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సంఘం నాయకులు, కాలనీ పెద్దలు జి రాజిరెడ్డి,గోపతి లక్ష్మణ్,చుంచు పోశన్న,మంచాల రామయ్య,ఎన్ రమేష్, సుభాష్ రెడ్డి, కోట భూమ్మయ్య, సాంబ మూర్తి,పేరాల తిరుపతి,ఎన్ అశోక్,సుద్దాల బ్రమచారి, కోడి శ్రీనివాస్,చుక్క రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 17 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. అధ్యక్షులుగా అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులుగా గాజెంగి హనుమాన్లు, హెూరహెూరిగా సాగిన ఎన్నికలలో విజయం సాధించారు. కోశాధికారిగా అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా చౌటపల్లి రఘునంద%శీ% ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల నిర్వహణ కమిటి సభ్యులు ఎనగందుల సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పద్మశాలి మండల అధ్యక్షులు కస్తూరి సత్యం ,చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, రాపల్లి మాజీ ఎంపీటీసీ కొక్కుల భూమయ్య లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు . సంఘ అభివృద్ధికి పాటుపడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, మాజీ కోశాధికారి అంకం లింబాద్రి,గూడూరి రాజన్న,అంకం రవి, ఎనగందుల సాయికృష్ణ, అనుమల్ల జలందర్, ఎనగందుల శంకర్, జక్కుల శ్రీనివాస్,అంకం గణేష్,అంకం సతీష్,ఎల్లే పవన్,ధర్మపురి మల్లేశం సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# పల్లెల్లో బోనాల సందడి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది.గ్రామల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది.బోనకల్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు.మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో శ్రద్ధ అసక్తుల్లతో బొడ్రాయి దేవత, తిరుపతమ్మ తల్లి,శ్రీకృష్ణ భగవాన్ ను దర్శిస్తూ ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు.అనంతరం పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు.అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు.ఉదయం అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు.బీపీ నాయక్ తనయ ఇషిక పరమేశ్వరన్ బోనమెత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని,పంటలు బాగా పండాలని బీపీ నాయక్ వేడుకున్నారు.



## కనకదుర్గమాత జాతర మహోత్సవం లో భాగంగా ఘనంగా జరిగిన కార్యక్రమం



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియారేలి కుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో %-% ఎస్సీ సెల్ నాయకులు తలపల్లి యుగేందర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమాత జాతర మహోత్సవం లో నేడు ఘనమైన శోభాయాత్ర, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులుఎం.ఎస్. రాజ్ ఠాగూర్ హాజరయ్యారు.ఈ జాతర మహోత్సవానికి రేలి కుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యం వహించగా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సంఘం సభ్యులు సమర్పణ భావంతో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేందర్ గారు స్వయంగా ఆహ్వానించగా, రాజ్ ఠాగూర్ ఆహ్వానం మన్నించి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్ ఠాగూర్ గారు, “ఇటువంటి జాతరలు మన సంస్కృతి, సాంప్రదాయాల ఆత్మ. భక్తి, భద్రత, సమానతా భావాలతో నిండి ఉండే ఈ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, మానవతను పెంపొందించటానికి దోహదపడతాయి. రేలి కులానికి చెందిన అన్నదాతలు, కార్మికులు, యువత ఎంతో సామాజిక చైతన్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమైనవి,” అని తెలిపారు.తాళ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ, “రేలి కుల సంక్షేమ సేవా సంఘం దశాబ్దాలుగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా, ఆరోగ్య రంగాలలో సేవలందిస్తూ నడిపిస్తుంది. ఈ మహోత్సవం ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక చైతన్యాన్ని తీసుకొస్తుంది. శాసనసభ్యులు. రాజ్ ఠాగూర్ సమయం కేటాయించి జాతరలో పాల్గొనడం మాకు గౌరవకరం,” అన్నారు.జాతర సందర్భంగా పూజారుల ఆశీర్వాదం, బోనాల సమర్పణ, సాంప్రదాయ నృత్యాలు, పల్లకి ఊరేగింపు, ఇతర ధార్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ మహోత్సవం, తెలంగాణలో రేలి కుల చైతన్యానికి, వారి సాంప్రదాయాలకు, సామాజిక సమగ్రతకు ప్రతిబింబంగా నిలిచింది.



## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి మండల బిజెపి మహిళ అధ్యక్షురాలు లీలావతి భయానంద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి) రంగారెడ్డి జిల్లా బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణా శిబిరం శంషాబాద్ లో జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ హాజరయ్యారు. అనంతరం శిబిరానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లీలావతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించినట్టు తెలియజేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి యూనియన్ నాయకుల డిమాండ్

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ వినతి పత్రం అందజేసినసింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మేదరి సారయ్య తోకల రమేష్ మద్దెల శ్రీనివాస్లిరామగుండం సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందిలిఈ కార్యక్రమంలో సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ రామగుండం నాయకులు మేదరి సారయ్య (సిఐటియు ), తోకల రమేష్ (టి యు సీ.ఐ), మద్దెల శ్రీనివాస్ (టి సి కేస్. ఎస్) పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులవేతనాలు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కావస్తున్న జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు జీవో నెంబర్ 22 కు గత ప్రభుత్వం గేజీట్ చేయకుండా వదిలేసిందన్నారు ఈనెల 22న హైదరాబాదులోని ప్రజా భవన్ ముందు జరిగే కార్యక్రమంలో కోల్బెల్ ఎమ్మెల్యేలు పాల్గొని మద్దతుగా మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని వేతనాల పెంపుకై తన వంతు కృషి చేస్తానని చేస్తున్నానని తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తున్నాంఈ వేతనాల పెంపుకై జరిగేపోరాటాలలో కార్మిక సంఘాలు కలిసి రావాలని కోరారు. సింగరేణి అధికారులు ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యంలో సింగరేణి అధికారులు మాత్రం కాంట్రాక్ట్ కార్మికులు ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కి తరలిరావాలని లికార్మికులకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామ దేవతలకు ఊర బోనాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మండలంలోని పలు గ్రామాల్లో మునీంఖానీ గూడెం, తేనెపల్లి గ్రామపంచాయతీలో శ్రావణమాసం సందర్భంగా గ్రామదేవతలకు తెలుగింటి ఆడబిడ్డలు బోనాలలో ఎత్తుకొని నైవేద్యాలు గ్రామదేవతలకు సమర్పించుటకు డబ్బు వాయిద్యాలతో గ్రామదేవతలకు తమ కోరికలను నెరవేర్చాలని గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను వేడుకొని బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు అందరూ కలిసి కార్యక్రమానీ విజయవంతంగా నిర్వర్తిస్తారు.

# ముగ్గురు దొంగలను అరెస్ట్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 17 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.దొంగల నుంచి 12 తులాల బంగారం,ఒక కారు,రూ.15 వేల నగదు,3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.జగిత్యాల రూలర్ పోలీసులను డీఎస్పీ రఘు చందర్ అభినందించారు.నేరస్థులు వనం పాపయ్య,వనం రాము, దాసరి రవిగా గుర్తించి అరెస్ట్ చేసిన కేసు నమోదు చేశామని తెలిపారు.

## శ్రీ కృష్ణ ఆలయంలో జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సేవాసమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణుడి దర్శనం చేసుకుని, ప్రాంత ప్రజల సౌభాగ్యం, సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ %-% “భగవాన్ శ్రీకృష్ణుడు ధర్మానికి ప్రతీక. ఆయన బోధించిన గీతా సందేశం మన జీవితాలకు మార్గదర్శనం. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నాను. ఈ పవిత్ర పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను” అని అన్నారు.క్రిష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు గోవింద నామస్మరణతో పాల్గొని వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు. చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈస్ట్) కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

మేడిపల్లి మన సాక్షి గొంతుకబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈటస్ట్) కొత్త కార్యవర్గాన్ని ఆదివారం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా ఏ. జంగారెడ్డి, ఆర్. జితేందర్ రెడ్డి, అధ్యక్షునిగా జోలం శశి ప్రీతం యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆనంద్ గౌడ్, ఉపాధ్యక్షునిగా కె. శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జె. శ్రీనివాస్, కోశాధికారిగా సి. హెచ్. బాలమురళి బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు జోలం శశి ప్రీతం యాదవ్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి దిశగా కృషి చేయడం నా ప్రాధాన్య లక్ష్యం. ముఖ్యంగా ప్రధాన రహదారి విస్తరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తాము అని హామీ ఇచ్చారు. కాలనీవాసులు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వాసుల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్, పి. కుమారస్వామి, బాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, గోపాల్, మల్లేశ్వర్, సతీష్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, రూపేష్ గౌడ్, నవ్ నీత్ రెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యం తో ఉన్న వ్యక్తి కీ ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కుందురు జైవిర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం బంటువారిగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు అంజయ్య అనారోగ్యం తో ఉండటం తెలుసుకొని పరామర్శించి వారి కుటుంబానికి 1,00,000 లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మన ప్రియతమా స్థానిక శాసనసభ్యులు కూందురు జై వీర్ రెడ్డి అన్న మిగిలిన. ఆపరేషన్ సొంత ఖర్చులతో చేపిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.



## వడియారం తిరుమల బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణోత్సవం




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 17 మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో శ్రావణ మాస చివరి ఆదివారం సందర్భంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణం శివ నూరు వెంకటేశ్వర శర్మ పంతులు తిరుమల బ్రదర్స్ అయినా తిరుమల చారి విష్ణు చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో అమ్మవారి కళ్యాణం నిర్వహించడం జరిగినది. పంతులువెంకటేశ్వర శర్మమాట్లాడుతూ తిరుమల కుటుంబ సభ్యులు ఆ తల్లి దయతో మంచిగా ఉండాలన్నారు వారు అమ్మవారికి రెండు లక్షల రూపాయల విలువగల ఆభరణాలు చేయించినారు పూజలో అమ్మవారికి అలంకరించి పూజలో పాల్గొనడం జరిగింది. అమ్మవారి దయతో పాడిపంట సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల బ్రదర్స్ తిరుమల చారి శైలజ,విష్ణుచారి నీరజ,వారి కుటుంబ సభ్యులు, గీతా కార్మికుడు అంకన్న గారి వెంకట గౌడ్,తీగల భూమా గౌడ్,వడ్డేపల్లి స్వామి,డాక్టర్ స్వామి, దప్పు కాశి,దప్పు రమేష్,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



## సిపిఐ పక్షాన నిలిచేందుకు సిద్ధమవ్వండి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో శాఖ సమావేశం గుడిద సత్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆనంద రావు మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలలో పోటీ చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. జడ్పీటీసీ స్థానానికి కలుపుకొని వెళ్లే మిత్ర పక్షానికి గెలుపు లో భాగం అవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామగ్రామానికి విస్తరించాలని కోరారు. ఎన్నో బూర్జువా పార్టీలు అధికారం లేకుంటే కనుమరుగు అయ్యాయని, అధికారం లేకున్న ప్రజలతో ఉండే పార్టీలు కమ్యూనిస్ట్ పార్టీలేనని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని, సిపిఐ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరి పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల అనంతర%శీ% స్థానిక సంస్థల ఎన్నికల పై ఆయా గ్రామాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించనున్నట్లు, శ్రేణులు కార్యోన్ముఖులు అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి రమేష్,శాఖ కార్యదర్శి గుదిద కృష్ణ,వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు,చావా గోపి,గుడిద నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కె.యస్.ఎ గార్డెన్స్, శ్రీనివాస నగర్, మిర్యాలగూడ నందు, దుగ్గేపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి బుసిరెడి రాఘవరెడ్డి- అంజమ్మ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు అనూష రెడ్డి - ప్రదీప్ కుమార్ రెడ్డి లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో నిడమనూరు మండల మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, తాజా మాజీ బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్,నరొత్తమ రెడ్డి,నూకల వెంకటరెడ్డి,నందకిషోర్ రెడ్డి, చెన్నారెడ్డి,గోపగాని నర్సయ్య,వేణు,కలగాని భరత్ తేజ,చామల మధుసూదన్ రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం,బుసిరెడ్డి మట్టా రెడ్డి,గజ్జల శివారెడ్డి,ఇస్రం లింగస్వామి,పోలోజు రమేష్ చారి,పాశం శ్రీనివాస రెడ్డి, నాగరాజు మరియు దుగ్గేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయి ఉత్తమ వ్యాసరచన అవార్డు.

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 17 ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 డి రాష్ట్ర స్థాయి లో వ్యాసరచన పోటీలలో శ్రీ కృష్ణవేణి పాఠశాలలో 8 వ తరగతి చదువుచున్న విద్యార్థిని ధ్యావ హన్విత ఉత్తమ ప్రతిభ కనభరిచి రాష్ట్ర స్థాయి బెస్ట్ వ్యాసరచన అవార్డు ఈ రోజు కొంపల్లి కే వీ ర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన డిస్ట్రిక్ట్ కాబినెట్ ప్రమాణ స్వీకార మహెూత్సవం లో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ముఖ్య అతిధి డి ర్ లయన్ బాబురావు మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో మా పాఠశాల విద్యార్థిని ఇంత గొప్ప రాష్ట్ర అవార్డు అందుకోవడం ఎంతో సంతోషం మరియు గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ రామక్రిష్ణన్, డైరెక్టర్స్ నాగరాజు మరియు రేణుక లింగమూర్తి తెలిపారు.









## లయన్ లింగమూర్తి కి రాష్ట్ర స్తాయి ఉత్తమ ఉపన్యాస అవార్డు ప్రధానోత్సవం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 17 లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట డి.స్ లింగమూర్తి ఈ రోజు జరిగిన డిస్ట్రిక్ట్ ఇన్స్టలేషన్ కొంపల్లి కె వి ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 320 డి స్వాతంత్ర దినోత్సవం (జననీ జన్మ భూమిశ్చ ) లో భాగంగా ఉపన్యాస పోటీలో అవార్డ్ అందుకోవడం జరిగింది. ఈ అవార్డు ను ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ పీఎంజేఫ్ జి.బాబు రావ్,320డి గవర్నర్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా లయన్ లింగమూర్తి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్,సెక్రటరీ పులబోయిన నాగరాజు, ట్రెజరర్ కొండ్రు నాగేశ్వర, జోన్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్,డి. సి,. సి. హెచ్ నర్సింలు, పాస్ట్ ప్రెసిడెంట్లు స్వర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మాం, సభ్యులు న్యాలపల్లి సతీష్,పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 17 మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కుమార్ (లడ్డు) నూతన గృహప్రవేశానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## మహమ్మదాబాద్‌లో వరి నాట్లు జోరు:

### కూలీల కొరత బీహార్ వలస కార్మికుల సాయం



మన సాక్షి గొంతుక న్యూస్: మహమ్మదాబాద్ ప్రతినిధి, మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్ గ్రామంలో వరి నాట్లు పనులు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ రంగంలో ఎన్నో ఆధునిక పద్ధతులు, యంత్రాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, వరి నాట్లు వంటి కీలకమైన పనిని ఇప్పటికీ మానవ కూలీలపైనే ఆధారపడి చేస్తున్నారు రైతులు. వరి నాట్లు యంత్రాలు లభ్యం కాకపోవడంతో, స్థానిక రైతులు కూలీల సహాయాన్ని తప్పకుండా తీసుకోవాల్సి వస్తోంది. అయితే, దీంతో కూలీలకు భారీ డిమాండ్ నెలకొంది, ఫలితంగా వేతనాలు కూడా పెరిగిపోయాయి. స్థానిక కూలీలు ఒక ఎకరా వరి నాట్లు పనికి రూ/-6,500 డిమాండ్ చేస్తుండగా, ఉపాధి కోసం బీహార్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన కార్మికులు ఎకరాకు ?4,800కే పని చేయడానికి ముందుకు వచ్చారు. ఈ వలస కూలీల సహాయంతో రైతులు కొంత ఊరట చెందుతున్నారు. "ఇలాంటి క్లిష్ట సమయంలో బీహార్ కూలీలు రాకపోతే మాకు చాలా ఇబ్బందులు వచ్చేవి. వారు వచ్చినందువల్ల వరి నాట్లు పనులు సాఫీగా సాగుతున్నాయి" అని గాదిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ పి. వెంకట్ రామ్‌రెడ్డి తెలిపారు. ఆయన పొలంలో ఈరోజు (ఆదివారం) ఉదయం 7 గంటలకు 15 మంది బీహార్ మగ కూలీలు వచ్చి, సాయంత్రం 4 గంటల వరకు పని చేసి 7 ఎకరా నాట్లు పూర్తి చేశారని వివరించారు. మాజీ సర్పంచ్ పి. వెంకట్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, స్థానిక కూలీలు రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తుండగా, వలస కార్మికులు 12 గంటలు పని చేసి సమయాన్ని పొదుపు చేస్తున్నారని చెప్పారు. "వీరు వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా వరి నాట్లు వేస్తున్నారు. దీంతో డబ్బు మరియు సమయం రెండూ ఆదా అవుతున్నాయి" అని ఆయన తన వివరణలో పేర్కొన్నారు. ఈ వలస కూలీలు పని చేయడం వల్ల రైతులు ఆర్థికంగా లాభపడటమే కాకుండా, పనులు వేగంగా పూర్తవుతున్నాయని ఆయన ఉదాహరించారు.



## మాయావతి గారి ప్రధానిగా చేయడమే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలి

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 విజయభాస్కర్బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు జోగులాంబ జిల్లా కేంద్రం బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ మాయావతి గారిని దేశ ప్రధాని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనీ చేయాలనీ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి ఎస్ రాజు వాల్మీకి భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు ఆయన హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు పని చేసి పార్టీనీ బలోపేతం చేయాలన్నారు. త్వరితగతిన మండల స్థాయి కమిటీలతో పాటు సెక్టర్ కమిటీలు, బూత్ స్థాయి కమిటీలు, వార్డు స్థాయి కమిటీల నిర్మాణంను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు పోటీ చేసి గ్రామాల్లో నీలి జెండాను ఎగర వేయాలన్నారు.ఆంతరం పూర్తి స్థాయిలో గద్వాల నియోజకవర్గ కమిటీనీ నియమించడం జరిగిందన్నారు. 1).బండారి ఎస్ రాజు అధ్యక్షులు 2).ఆకేపోగు వెంకట్ –ఉపాధ్యక్షుడు3).రామ్ పోగు నరేష్ కుమార్ –ప్రధాన కార్యదర్శి 4).దాదేపోగు దేవన్న –అసెంబ్లీ కార్యదర్శి 5).గౌతమ్ – అసెంబ్లీ కోశాధికారి లను నియమించడం జరిగిందన్నారు. అదేవిదంగా గద్వాల టౌన్ అధ్యక్షులుగా కోస్గి దేవేందర్ ను నియకమ్మయ్యరని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, ఎర్రవల్లి మండల అధ్యక్షులు ధర్మవరం రాముడు, పరుశ రాముడు, లక్ష్మన్న, భాస్కర్, ఆంజనేయులు, శివన్న నారాయణ ఇతరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ జన్మదినం జయప్రదం చేయండి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 17 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు న్యూ బోయగూడా ముదిరాజ్ భవన్ లో 19వ తారీకు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. కావున దయచేసి ముదిరాజ్ బంధువులు అధిక సంఖ్యలో విచ్చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించవలసిందిగా కోరుచున్నాము. అని ముదిరాజ్ సంఘం జాతీయ ఎగ్జిబిషన్ నెంబర్ తెలంగాణ ఉద్యమకారుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మదిరాజ్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరియు ముదిరాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ అధ్యాయంలో ఘనంగా నిర్వహించు పడుచున్నది కావు న ముదిరాజ్ బిడ్డను అధిక సంఖ్యలో వచ్చేసి కార్యక్రమం విజయ వంతం చేయవలసిందిగా కోరుచున్నాము అని పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ జాతీయ ఎగ్జిబిషన్ నెంబర్ తెలంగాణ ఉద్యమకారుడు ముదిరాజ్ సోదరులను కోరారు.



## ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి –హిందూ జ్ఞాన వేదిక –త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పాలమాకుల లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఆదివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల,సన్నాయిలతో,భగవద్గీత శ్లోకాలతో జయ జయ ద్వానాల మధ్యల జనగామ ధర్మకంచ,చమన్,గుండ్లగడ్డ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం జనగామ ధర్మాకంచ కాలనీ నుండి గుండ్లగడ్డ వరకు ఈ కార్యక్రమం జరిగింది.హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ 14 వార్డ్ మాజీ కౌన్సిలర్ పేర్ని స్వరూప ఆంజనేయులు,అమ్మ పౌండేషన్ అధ్యక్షులు మని, భీమ్ రాజు,జనగామ, భువనగిరి,చేర్యాల,కమిటీ సభ్యులు మరియు ధర్మకంచ కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తే మెట్టెలు అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని కేసిరెడ్డిపల్లె గ్రామంలో తాళ్లపల్లి సుజాత, బిక్షపతి గౌడ్ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ మరియు జనగామ మాజీ కౌన్సిలర్ దివ్య అరవింద్ రెడ్డి పుస్తె మట్టలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అరవింద్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో గత పది సంవత్సరాల నుంచి పేదింటి బిడ్డలకు పుస్తె మట్టలు ఇస్తున్నామని తెలియజేశారు. పేదలకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేశారు. తమ కుమార్తె వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన దివ్య అరవింద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడబోయిన అజయ్ రెడ్డి, కందారపు రాజమౌళి, పోతుల ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా పురగిరి క్షత్రియ పెరిక సంఘం బోనాల పండుగ...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడు దాచేపల్లి మల్లేశం అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో శివ సత్తుల నృత్యాలతో, మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఏడాది ఘనంగా పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు.బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున భక్తులు భక్తితో అమ్మవారికి బోనాలు పట్టువస్త్రాలు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొన్నే రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

ఆగస్టు 17,మన సాక్షి గొంతుక బచ్చన్నపేట : బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో శ్రావణమాస బోనాల కార్యక్రమంలో భాగంగా కొన్నె రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న అమ్మవార్లకు మహిళలు భక్తిశ్రద్ధలతో డప్పుల మోతలతో, సామూహికంగా బోనాలు నైవేద్యంగా సమర్పించారు. అమ్మవార్ల కృపాకటాక్షాలు ప్రజలందరూ పై ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.




## ‘ప్రజాభద్రత పోలీసు బాధ్యత’ కార్యక్రమం:

### విద్యార్థులకు సామాజిక అవగాహన


మన సాక్షి గొంతుక న్యూస్/మహమ్మదాబాద్ ప్రతినిధి:మహబూబ్‌నగర్, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం (17.08.2025) మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెన్నాచేడు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ‘ప్రజాభద్రత%–%పోలీసు బాధ్యత’ అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. సురక్ష పోలీసు కళా బృందం పాటలు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మరియు షిటీమ్ సభ్యులు మాటలతో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథులు మరియు పోలీసు అధికారులు ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు. “పోలీసుల ఉనికి మీ భద్రత కోసమే. చట్టపరంగా జీవించే వారు భయపడాల్సిన అవసరం లేదు” అని వారు పేర్కొన్నారు. మహిళలు మరియు విద్యార్థినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుందని, సమాచారం ఇచ్చి సహాయం పొందాలని కోరారు. బాధిత బాలికలు మరియు మహిళలకు భరోసా, సఖీ సెంటర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు.సైబర్ మోసాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. “సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి” అని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930ను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్‌నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఐపిఎస్ గారి సంకల్పాన్ని వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి మరియు భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సురక్ష పోలీసు కళా బృందం, షిటీమ్ మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు ప్రజలలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు పోలీసు శాఖ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.




## రోడ్డు ప్రమాదం జరిగి మంచానికే పరిమితమైన వ్యక్తికి సహాయం చేసిన అమీర్ అలీ ఫౌండేషన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ ఇబ్రంపేట గ్రామస్తుడైన ఆడెపు ప్రశాంత్ రొడ్డు ప్రమాదం లో త్రీవంగా గాయపడి గత కొంతకాలంగా నడవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యారని వారి స్నేహితులు ద్వారా ఈ విషయం అమీర్ అలీ ఫౌండేషన్ వారికి తెలియజేయడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి నిత్యావసర సరుకులు బియ్యం, కూరగాయలు, అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఖాజ మైనోద్దిన్ అద్వకేట్ హాలిం అమ్జాద్ ఖాన్ పాల్గొన్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్

మన సాక్షి గొంతుక న్యూస్/లింగాల ఘణపురం:లింగాల ఘణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన రాగం సువర్ణ సత్యనారాయణ యాదవ్ కూతురు వివాహాము ఆదివారం జనగామ పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరుగగా ఈ వివాహమునకు ముఖ్య అతిథిగా జనగామ జిల్లా భాజపా అధ్యక్షులు సౌద రమేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్ పల్లి సతీష్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు దేవరాయి ఎల్లయ్య,శివ,జగదీష్, కొమురయ్య,చౌదరపల్లి భాస్కర్,మార్పు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ,చౌదరిపల్లి మహేందర్,మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు.